క్లుప్తంగా

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఉండాలి



పెర్కిట్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలని ఫైర్ స్టేషన్ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. పెర్కిట్‌లోగల కాంతి హైస్కూల్‌లో శుక్రవారం అగ్నిప్రమాద భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్లక్ష్యంగా పొగతాగడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, వంటగ్యాస్ లీకేజీల వల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రమాద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి అధిక ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఏవిధంగా ఆర్పాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి, లీడింగ్ ఫైర్ అధికారి సురేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎల్‌ఆర్‌ఎస్ సర్వే



రుద్రూర్: భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల సర్వే కొనసాగుతోంది. కోటగిరి, పోతంగల్ మండలాల్లో శుక్రవారం ఎంపీడీవో చందర్ పర్యటించి క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. దరఖాస్తుల ద్వారా వివరాలు సేకరించారు. ఉమ్మడి కోటగిరి మండలంలో 277 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 18 దరఖాస్తులు పరిష్కారమయినట్టు ఎంపీడీవో పేర్కొన్నారు. ఏఈ సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

జ్వర సర్వే పక్కాగా నిర్వహించాలి



రెంజల్(బోధన్): గ్రామాల్లో జర్వ సర్వేను పక్కాగా నిర్వహించాలని బోధన్ డీఎల్‌పీవో మధుకర్, ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి వెళ్లి జ్వర పీడితులను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఓటర్ గుర్తింపు, పారిశుధ్య నిర్వహణ, ఎల్‌ఆర్‌ఎస్ సర్వేపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎంపీవో రఫీ అహ్మద్, రవి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



బోధన్‌టౌన్(బోధన్): వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ వీరయ్య సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే జరిమానా తప్పదన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. క్లబ్ ప్రతినిధులు బాలగంగాధర్, ఆదినారాయణరెడ్డి, బాలచంద్రం పాల్గొన్నారు.

ప్రజావేదిక వివరాల వెల్లడిలో జాప్యం

రుద్రూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామ సభలు, మండల స్థాయిలో ప్రజా వేదిక పూర్తయినప్పటికీ రికవరీ వివరాలు వెల్లడించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పది రోజుల క్రితం గ్రామాల్లో, ఐదు రో జుల క్రితం మండల స్థాయి సామాజిక తనిఖీ సభ లు ముగిశాయి. ఇందులో సులేమాన్‌నగర్, రాణంపల్లి గ్రామాల్లో భారీ అవకతవకలు జరిగినట్టు సోషల్ ఆడిట్‌లో బహిర్గతమైంది. ఈ నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం ఆడిషనల్ పీడీ, విజిలెన్స్ అధికారి సందర్శించి సోషల్ ఆడిట్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాథమికంగా రూ. ఐదు లక్షల వరకు నిధులు దుర్వినియోగమయినట్టు గుర్తించామని, లోతుగా విచారణ జరిపి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తావ ఎంపీడీవో సురేష్ బాబు పేర్కొన్నారు.

గుంతల రోడ్డుపై వెళ్లేదెలా?

- అధ్వానంగా తల్వేద-నాళేశ్వర్ రహదారి
- ఇబ్బందుల్లో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



గుంతలమయంగా మారిన తల్వేద-నాళేశ్వర్ రోడ్డు

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని తల్వేద-నవీపేట మండలం నాళేశ్వర గ్రామాల మధ్య గల రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్లాల్సి వస్తోంది. భయం భయంగా ప్రయణం చేస్తూ రోడ్డును దాటితే చాలు అనే పరిస్థితి నెలకొంది. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ బీటీ రోడ్డు కొట్టుకుపోయింది. కాగా నందిపేట మండలంలోని గ్రామాల నుంచే కాకుండా ఇతర మండలాల ప్రజలు ప్రయాణ దూరం తక్కువ వస్తుందని బైంసా, బాసర్, ముథోల్, మహారాష్ట్రలోని పలు గ్రామాలకు ఈ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. కానీ రోడ్డు అధ్వానంగా మారడంతో వారికి అవస్థలు తప్పడం లేదు. పాలకులు, అధికారులు రోడ్డు దుస్థితిని పరిశీలించినా, మరమ్మతులు మాత్రం చేపట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



గతంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. వేలాది మంది ఈ రోడ్డు గుండా ప్రయాణాలు కొనసాగిస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలి. – చెన్నొల్ల రాంరెడ్డి, తల్వేద గ్రామం

మరమ్మతులు చేపట్టాలి



మా గ్రామ శివారులోని నాళేశ్వర్‌కు వెళ్లే రోడ్డు ప్రాణాంతకంగా మారింది. నాయకులు రోడ్డు చెడిపోయిందని పరిశీలించినప్పటికీ మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. – లోక సాయారెడ్డి, తల్వేద

రైతు ధర్నాను జయప్రదం చేయాలి



నందిపేటలో మాట్లాడుతున్న నాయకులు

నందిపేట్(ఆర్మూర్): ఆర్మూర్‌లో నేడు నిర్వహించనున్న రైతుల ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు కోరారు. ఈమేరకు మండలంలోని పలు గ్రామాలో కార్యక్రమంపై శుక్రవారం ప్రచారం నిర్వహించారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ కల్పించాలనే డిమాండ్ మేరకు చేపట్టిన రైతుల సమావేశానికి అధిక సంఖ్యలో రైతులు హాజరు కావాలని కోరారు. ఆర్మూర్‌లో జరిగే రైతు నిరసనలో ప్రతి ఇంటి నుంచి రైతులు హాజరు కావాలని కోరారు. బీఆర్‌ఎస్, బీఎస్‌పీ, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వేల్పూర్: రైతులందరి పంట రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆర్మూర్‌లో నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ రైతు నాయకుడు మిట్టపల్లి మహిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేల్పూర్ మండల గ్రామాల రైతులు ఇంటికొకరు చొప్పున తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో రైతు నిరసన కార్యక్రమానికి ఆర్మూర్ ప్రాంత రైతాంగం భారీగా తరలి రావాలని రైతు ఐక్యకార్యచరణ కమిటీ పిలుపు నిచ్చింది. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతులు, రైతులు రైతుల సంఘాలు తీర్మానం చేసుకొని రావాలని కోరారు. రైతు నిరసనకు ఏసీపీ బస్వారెడ్డి నుంచి అనుమతి తీసుకున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

సీపీఎస్ రద్దు చేయాలి



మోర్తాడ్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు చేయాలని పాత పెన్షన్ విధానం అమలు చేయాలని మోర్తాడ్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని అమలు చేసిన ఆగస్టు 23ను బ్లాక్‌డేగా పాటిస్తూ పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మామిడి రవీందర్, ప్రభాకర్, అశోక్, సంధ్య, వినోద్, రవి, దీపిక, మోనేశ్వరి, అనిత, పద్మ, శకుంతల, బాలరాజు, మనోజ్, రాజ్‌కుమార్, రాము, శ్యామ్ పాల్గొన్నారు.

సమాచారం..

- నేడు పలు గ్రామాల్లో కరెంట్ కోత

నందిపేట్(ఆర్మూర్): మాక్లూర్, నందిపేట మండలాలలోని పలు గ్రామాల్లు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. నందిపేటలోని 133/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

- హాస్టల్స్‌లో కలెక్టర్ రాత్రి బస చేయాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ రెసిడెన్షియల్, సంక్షేమ వసతి గృహాలలో కలెక్టర్లు ఒకరోజు రాత్రి పూట బస చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి నెలలో ఒకసారి జిల్లాలోని ఏదైనా రెసిడెన్షియల్ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలలో రాత్రి బస చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కంటివైద్య శిబిరం



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఏఆర్‌పీ క్యాంప్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సూర్య ఆరోగ్య సంస్థ, ఛత్రపతి యువజన సంఘం సహకారంతో విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించారు. పలువురు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన వారికి త్వరలో అందిస్తామని సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్, బండారి నరసింహులు, వెంకటేశ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నూతన కార్యవర్గాలు..

- ఎస్‌జీటీయూ ఆర్మూర్ మండలం..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని టీఎన్జీవోస్‌భవన్‌లో శుక్రవారం ఎస్‌జీటీయూ ఆర్మూర్ మండల నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొన్న ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా బంటు ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా శ్రావణి, అరవింద్, బ్రహ్మానందం, బసంత్, లక్ష్మీ నారాయణ, మెట్టు గంగారాం, చంద్రశేఖర్ ఎన్నికైయ్యారు. కన్వీనర్ వెంకటరమణ, కోకన్వీనర్ గంగప్రసాద్, రవి, మోహన్, మధు, నరేందర్, సంతోష్ పాల్గొన్నారు.

- రుద్రూర్ పద్మశాలి సంఘం..



సాయిలు అధ్యక్షుడు

రుద్రూర్: రుద్రూర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గెంటిల సాయిలు పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా 11వ సారి ఎన్నిక కావడం గమన్హారం. ఉపాధ్యక్షులుగా కిషన్, జంగం సత్యరాజు, కార్యదర్శిగా చిలుక నవీన్, గుడ్డెటి కార్తీక్, కోశాధికారిగా అంకం దత్తు ఎన్నికయ్యారు.

- సార్వజనిక్ గణేశ్ ఉత్సవ కమిటీ





శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షుడు

బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో శుక్రవారం గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం శ్రీ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందుకాల శ్రీకాంత్ గౌడ్ (29వ వార్డు కౌన్సిలర్), ఉపాధ్యక్షులుగా సింధి విజయ్ కుమార్, గమీరావు పేట శ్రీను, ఉద్మీర్ సందీప్, ఉప్పుల రామకృష్ణ, కాసర్ల గోవింద రాజు, ప్రధాన కార్యదర్శిగా తాడు మహేష్, కోశాధికారిగా గంగుల దేవిదాస్, ప్రచార కార్యదర్శులుగా లోకేష్ గౌడ్, పురాణే దిలీప్ కుమార్, సహాయ కార్యదర్శులుగా దాల్ మాల్కు శంకర్, పుర్మ సతీష్, కుంటోల్ల సాయిలు, గౌరవ సలహదారులుగా పట్టణ పెద్దలు, పలువురు ప్రముఖులను ఎన్నుకున్నారు. పట్టణాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఆందోళన వద్దు



నవీపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ విడతల వారీగా రుణమాఫీ వర్తిస్తుందని పేర్కొన్నారు. రైతు పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఓర్వలేక బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. సాంకేతిక లోపాలతోనే రుణమాఫీలో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. నాయకులు బుచ్చన్న, సంజీవ్‌రెడ్డి, మూస, బాబు, ఈశ్వర్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

- వైభవంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో నూతన నిర్మించిన సంకట విమోజన గణపతి ఆలయంలో శుక్రవారం స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగాయి. చివరి రోజు యంత్ర ప్రతిష్ఠాపన, మూర్తి ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ వ్యవసాయ సలహదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై పూజలు నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ కూచి సిద్దు, శంకర్ పటేల్, కొట్టం మనోహర్, పత్తి లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాధ్యతల స్వీకరణ




రుద్రూర్: రుద్రూర్ నూతన ఎస్సైగా సాయన్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో మండల ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన



బోధన్‌రూరల్: మండలంలోని పెగడపల్లి, పెంటా కాలన్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు శుక్రవారం ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (వర్డ్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక హక్కులు, చట్టాలు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. సంస్థ ప్రతినిధులు కూర చంద్రశేఖర్, రజిత, హెచ్‌ఎంలు మంగళ, అబ్బయ్య, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం



రెంజల్(బోధన్): రెంజల్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు క్విజ్, రంగోళి, వ్యాచరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి, విజేతలకు హెచ్‌ఎం ఆంజనేయులు బహుమతులను అందించారు. ఉపాధ్యాయులు భూమాయప్ప, శేఖర్, గంగాధర్, నరేందర్‌లు పాల్గొన్నారు.

నవీపేట మండల కేంద్రంలో..



నవీపేట: మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో శుక్రవారం నేషనల్ స్పేస్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్రో సాధించిన విజయాలను విద్యార్థులకు ఫోటో ప్రదర్శనలో వివరించారు. ప్రతి విద్యార్థి అంతరిక్షంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సైన్స్ ఫోరమ్ అధ్యక్షుడు బోగ లక్ష్మన్ సూచించారు. కరస్పాండెంట్ హన్మాండ్లు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు గంగిరెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



ఎడపల్లి(బోధన్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన 65మంది బాధితులకు సుమారు రూ.15 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ అందజేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నారాయణ, గంగాకిషోర్, నాయకులు ఎల్లయ్య యాదవ్, గంగా ప్రసాద్, శంకర్, సుభాష్, మోహన్‌రెడ్డి, బండారు దశరథ్, చిక్కల లక్ష్మణ్, విజయ్‌కుమార్‌గౌడ్, తాహెర్, అశ్వక్, అమరుల్లా, కాజా, సయ్యద్ జావిద్ ఉన్నారు.

బోధన్ పట్టణంలో..



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని బల్దియా కార్యాలయంలో కౌన్సిలర్ శరత్ రెడ్డి పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మాజీ కౌన్సిలర్ అంకుదాము, నాయకులు మహిపాల్ రెడ్డి, గంగాధర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫయర్..



మోర్తాడ్: మండలంలోని సుంకెట్ ఉన్నత పాఠశాల 2000–2001 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం రూ.65వేలు విలువ గల వాటర్ ప్యూరిఫయర్ యూనిట్‌ను పాఠశాలకు అందజేశారు. హెచ్‌ఎం సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎల్‌వోసీ అందజేత



మోర్తాడ్: మండలంలోని పాలెంకు చెందిన రాజన్న అనే వ్యక్తికి వైద్య చికిత్స కోసం శుక్రవారం ప్రభుత్వం నుంచి రూ.2లక్షల వరకు ఎల్‌వోసీ మంజూరైంది. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి సహకారంతో సాయం అందడంతో వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ




వేల్పూర్: మండలంలోని లక్కోర ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్మూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు శ్రీధర్, విజయానంద్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..



ఆర్మూర్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం పరిశుభ్రత, ఆరోగ్యంపై లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు న్యాప్కిన్స్‌ను పంపిణీ చేసారు. క్లబ్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు తిరుపతి, విజయానంద్, బైరి శ్రీధర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతం



బోధన్: పట్టంలోని లయన్స్ కంటి ఆస్పత్రి ఆడిటోరియం హాల్‌లో శుక్రవారం గర్భిణులకు లయన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప సేవశాఖ అధ్వర్యంలో కొత్తపల్లి నవిత, తన్నీరు రాజ్యలక్ష్మి ఆర్థిక సహకారంతో సీమంతం నిర్వహించారు. లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ వేమూరి లక్ష్మి, బసవేశ్వర్‌రావు, కాట్రగడ్డ భారతి, సమద్, నవిత, సుబ్బారావు, పోశెట్టి, శ్రీకాంత్ ,శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పర్వతారోహకుడికి సన్మానం



నవీపేట: మండలంలోని నాళేశ్వర్ యువకుడు ఆర్మూర్ మారుతి ఇటీవల రష్యాలో ఎత్తైన పర్వతాన్ని అధిరోహించారు. ఈసందర్భంగా ఆయనను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. బినోల సొసైటీ చైర్మన్ మగ్గారి హన్మాండ్లు, వివేకానంద యూత్ ప్రతినిధులు, వీడీసీ నాయకులు ప్రవీణ్, శేఖర్, రాకేష్ పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌కు..



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన అంకు సంధ్యా దామోదర్‌రెడ్డి దంపతులను శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి అభినందనలు తెలిపారు. నాయకులు రవీందర్ యాదవ్, గంగారాం, తోకల గంగారెడ్డి, సత్యం, మహ్మద్ రజాక్, నక్కలింగారెడ్డి, అహ్మద్, శ్రీనివాస్‌రావు, రవిశంకర్‌గౌడ్, సాగర్ ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	డిమోంటి కాలనీ (తెలుగు) - 11.35, వెడ్డింగ్ డైరీస్ (తెలుగు) - 2.40, భీమవరం పీ.ఎస్ పరిధిలో - 5.20, - ఏలియన్ రోములస్ (తెలుగు)- 7.45 స్త్రీ - 2 (హిందీ) - 10. 30
స్క్రీన్-2 –	ఏలియన్ రోములస్ (తెలుగు)- 10.15 ఆయ్ (తెలుగు) - 1.00 తంగలాన్ - 4.05 స్త్రీ-2 (హిందీ) - 07.25 మారుతినగర్ సుబ్రమణ్యం - 10.40
స్క్రీన్-3 –	యజ్ఞ (తెలుగు) - 10.15 కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.05 డిమోంటి కాలనీ -2 (తెలుగు) - 4.20, 10. 30 ఆయ్ - 7.25
స్క్రీన్-4 –	మారుతినగర్ సుబ్రమణ్యం - 12.55 7.00 రేవ్ (తెలుగు) - 4.05 తంగలాన్ (తెలుగు) - 10.05

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీ-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
స్క్రీన్-3	స్త్రీ-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్త్రీ-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీ -2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీ-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,100	వెండి (కిలో)	88,900
22 క్యారెట్స్	68,357		

– నిజామాబాద్ బిజినెస్